The First Telugu Bi-Weekly in Andhra Desa The only Telugu News Paper for H E H The Nizam's Dominions.

గోలకొండ పత్రిక

ప్రతి బుధవారము శనివారము ప్రకటింపఁబడును

హైదరాబాదు—దక్కను

103189 GOLAKONDA PATRIKA HYDERABAD Dn.

సంపుటము ౫ } ప్రజోత్పత్తి నామ సంవత్సర వైశాఖ శు॥ ౧౨ బుధవారము 29-4-31 { సంచిక ౯౪

DIAMOND రత్నోత్సవ సంవత్సరము JUBILEE YEAR

1871—1931

అమలులోనున్న ఆరు శతాబ్దముల భీమాలు

౧౮౮౦
రు ౧౦౮,౫౬,౧౬౩
౧౮౯౦
రు ౪,౬౫,౫౩,౭౬౩
౧౯౦౦
రు ౧౬,౧౦,౫౭,౬౧౬
౧౯౧౦
రు ౩౯,౮౭,౪౭,౯౮౮
౧౯౨౦
రు ౧౩౫,౧౭,౮౧,౨౦౮
౧౯౩౦
రు ౭౯౫,౪౭,౨౬,౬౦౯

ఆరు శతాబ్దముల ఆదాయములు

౧౮౮౦
రు ౧౩,౧౫,౬౪౪
౧౮౯౦
రు ౯౮,౭౦,౮౭౨
౧౯౦౦
రు ౨,౯౧,౩౦,౨౫౨
౧౯౧౦
రు ౧౦,౬౦,౯౬,౫౦౫
౧౯౨౦
రు ౩౧,౮౬,౯౯,౪౫౫
౧౯౩౦
రు ౧౬౩,౫౬,౭౧,౧౯౯

అరువదిసంవత్సరముల అభివృద్ధి

౧౯౩౦ సంవత్సరము స్టేటుమెంటు

చెల్లింపబడిన క్రొత్త భీమాలు [నికరము]	రు ౧౬౬,౦౨,౧౮,౮౭౬
అమలులోనున్న భీమాలు ,,	రు ౭౯౫,౪౭, ౨౬,౬౦౯
మొత్తము ఆదాయము ,,	రు ౫౨,౬౮,౧౭,౮౫౯
పాలసీహోల్డరులకును లాభముపొందువారికిని [Beneficiaries] లకును ౧౯౩౦ లో చెల్లించిన మొత్తములు	రు ౨౩,౦౨,౭౯, ౭౮౭
అగ్గనిజేషన్ అయినపరనుండి పాలసీహోల్డరులకు చెల్లించిన మొత్తములు	రు ౧౪౨,౩౨,౮౪,౭౧౨
మొత్తము బాధ్యతలు [చెల్లించబడిన మూల నిధితో సహా]	రు ౧౫౩,౩౮,౯౧,౫౪౭
విలువ మరియు కాంటిన్జెన్సీ రిజర్వు	రు ౧౦,౧౪,౭౯,౬౫౨
౧౯౩౦ డిసంబరు ౩౧ వ తేదిన ఆస్తుల మొత్తము	రు ౧౬౩,౫౩,౭౧,౧౯౯
,, ,, ,, నిధులు	రు ౧౫౬,౬౩,౮౨,౨౭౬

డైరెక్టరుల నివేదిక నుండి కొన్ని వాక్యములు

అన్ని విధములైన వ్యవహారములు కష్టములకు లోనైన నీ సంవత్సరమున ఈ కంపెనీయందు ప్రశంసనీయమైన అభివృద్ధి జరిగినది. చెల్లింపబడిన క్రొత్త పాలసీలలో రు ౪,౨౨౯౯,౦౩౪ లు హెచ్చుగల గలదు

అమలులోనున్న భీమాలలో రు ౧౨౭,౪౬, ౨౭,౭౯ లు హెచ్చినవి. ఆర్థిక చిక్కులున్న సీకాలమున కంపెనీయందు పాలసీహోల్డరులుంచిన కంట్రాక్టులు హెచ్చువిలువతో నుంచిరనుటకు ఈ లాభమే దృష్టాంతరముగ నున్నది.

నివేదికా కాలమున పాలసీల యొక్కయు, గ్రూపు భీమాల సర్టిఫికేట్లయొక్కయు, సంఖ్య ౧౦ లక్షలకు మించినది.

మొత్తము నికరఆదాయము రు ౩,౬౨,౭౨ ౮౬౫ లు హెచ్చినది.

పాలసీ హోల్డరులకును, బెనిఫిషియరీలకును, చెల్లించిన మొత్తములు కంపెనీయొక్క ౧౦ సంవత్సరమున [పదిసంవత్సరములకుపూర్వము] అమలులోనున్న మొత్తము భీమాలకు సమానముగనున్నది.

స్వల్ప ఆస్తులపై ప్రతిశత ౬ ఉర వడ్డీ లెక్కింపబడెను.

నివేదికాకాలమున పాలసీహోల్డరులకు చెల్లించిన లాభము రు ౭,౧౨, ౨౫,౬౪౧ లు.

ఇవి ఉమలులోనున్న ప్రకారము ముందుసంవత్సరముగూడ పాలసీ హోల్డరులకు లాభము పర్చబడును.

కావలెను

ఈ క్రింది ప్రాంతములనుండి గోలకొండ పత్రికకు వార్తలు వ్రాయు విలేఖరులు కావలయును.

౧. వనపర్తి సంస్థానము
౨. గద్వాల ,,
౩. ఆత్మకూరు ,,
౪. గోపాలపేట ,,
[illegible] రాయచూరు (టవున్)
౬. మాబదు ,,
౭ మహబూబునగరము ,,

యీ ప్రాంతములవారు విలేఖరులుగా [illegible]ండగోరిన యెడల తెలుప్రార్థితులు.

సంపాదకుడు

గోలకొండ [illegible]

౧౩౩౯ ఫ. న్యాయశాఖా నివేదిక

న్యాయరక్షక శాఖల కార్యదర్శుల విమర్శనము

ఈ దశాబ్దములో న్యాయశాఖయందు జరిగిన మార్పులు. ముందు చేయవలసిన కార్యము.

౧౩౩౯ ఫ న్యాయశాఖా నివేదికపై న్యాయరక్షక శాఖల కార్యదర్శులగు నవాబు అక్బర్ యార్జంగు బహద్దరు ఇట్లు విమర్శ గావించుచున్నారు:—

ఇది న్యాయశాఖయొక్క రెండవ నివేదిక. ప్రధాన న్యాయమూర్తులగు నవాబు మిర్జా యార్జంగు బహద్దరు కాలము ౧౧ రిపోర్టు నివేదికా కాలమున న్యాయశాఖాధికారుల సంఖ్య గతిన సత్వరముండెనే యుండెను. కాని ప్రతి సంవత్సరము కార్యబాహుళ్యము హెచ్చుచున్నది. అభియోగముల విధముల బట్టిచూడ పెద్ద కోర్టుల (సూబా నిజామతు, క్రిమినలు అప్పీల్సు (ఫౌజ్దారి మురాఫాల నిగ్రానీలు) గాక సివిల్ (దివాని) క్రిమినలు (ఫౌజ్దారి) కేసుల సంఖ్య హెచ్చినది. ఈ మొత్తముపై జూచిన ౧౩౩౭ ఫ లో అభియోగముల సంఖ్య ౧౩౦౪౮౮ ఉండెను. కాని ౧౩౩౯ ఫ లో ౧౩౯౬౧౨ అయ్యెను. దీనికి పూర్వపు అభియోగములు కూడ చేర్చిన ౧౩౩౯ ఫ లో మొత్తము విచారణ చేయవలసిన అభియోగముల సంఖ్య ౧౯౦౨౯౨ అగును. వీనిలో నివేదికా కాలమున ౧౩౬౮౬ అభియోగములు తీర్పుచేయబడెను. అనగా గతవత్సరముకన్న ప్రకృతి ౫ అభియోగములు హెచ్చుగ నివేదికా కాలమున పరిష్కరింపబడెను. ఇంతియకాక కాలపరిమితిలో కూడ ౫ దినములు తగ్గెను. కాని సివిలు (దివాని) కేసులలో సగటున ప్రతి కేసుకు ౧౦౦ దినములు గతవత్సరముకన్న హెచ్చు పట్టెను. ఈ కాలపరిమితిని తగ్గించుటకు శ్రద్ధ వహింపవలెనని యున్నది.

౧౩౩౯ ఫ లో పోలీసువారు ౯౫౨౨ నకదీని తత్క్షణము ప్రకారము న్యాయస్థానమునకు ప్రాసిక్యూటు (చాలాను) చేసిరి. వీరిలో ప్రతి ౧౨౨౦౩౩ మందికి శిక్ష విధింపబడెను. కాని వారిలో ఎందరికి జైలు శిక్షలు విధింపబడెనో తెలియుటలేదు. ముందట్టి అంకెల దెలుపు పట్టీను సిద్ధపరచుట ఉపయుక్తము.

ప్రభుత్వమువారి అనుమతిపై నిరపరాధుల విడుదలకు సంబంధించిన ౯౦ అప్పీల్సు చేయబడెను. ఇందు ౧౬ అప్పీలు మాత్రమే అంగీకరింపబడినవి. దీనిచే న్యాయస్థానము నిందితుల విడిచిపెట్టుటలో చాల జాగ్రత్త వహించుచున్నదో విదితమగుచున్నది.

ఫౌజ్దారి అధికారులుగను మాలు అధికారులు ౧౩౩౭ ఫ, ౧౩౩౯ ఫ, సంవత్సరములలో ౧౪౭౬ అభియోగముల విచారణ గావించిరి. ఒకనికి మాత్రమే శిక్ష విధింపబడెను. ఈ అభియోగముల కాలపరిమితి ప్రతి కేసుకు సగటున ౧౨౨ దినములు. ఇట్టి న్యాయస్థానముల నుండి కలుగుచున్న ఫలితము సంతృప్తికరముగ లేదు.

౧౩౩౯ ఫ లో న్యాయశాఖయొక్క ఆదాయములో సుమారు ఏడు వేల రూపాయలు తగ్గెను. అయినను దీనితో పాటు వ్యయముకూడ సుమారు ౧౫ వేలు తగ్గెను. కనుక ఆదాయ వ్యయములను బట్టిచూడ గతవత్సరముకన్న ఈ సంవత్సరము ప్రభుత్వమునకు కొద్దిగ లాభమే కలిగినది.

ఈ నివేదికలో ముఖ్యముగా ౧౩౩౯ ఫ సంఖ్యలను ౧౩౨౧ ఫ లో వానితో పోల్చిచూపి గత ౧౦ సంవత్సరములలో న్యాయశాఖ యెంతవరకభివృద్ధి జెందెనో చూపబడినది. అట్టి అంకెలపై దృష్టి ప్రసరించిన ౧౩౨౧ ఫ లో న్యాయశాఖాధికారుల సంఖ్య ౨౪౫ ఉండెననియు కాని ౧౩౩౯ ఫ లో ౧౩౯ ఉండెననియు గన్పట్టును. ౧౩౨౧ ఫ లో ౨౪౦౬౮౭ కేసులుండెను. ౧౩౩౯ ఫ లో ౧౭౨౦౦౬ కేసులుండెను. ఈ తమ్మ అధికారులచే ౧౩౨౧ లో ౧౭౮౫౫ కేసులు పరిష్కరింపబడెను. ౧౩౩౯ ఫ లో ౧౩౬౮౬ కేసులను పరిష్కరించిరి. ప్రతి అభియోగము కాలపరిమితి సగటున ౧౧౫ దినములు పట్టెడి ౧౦౯ దినములు అయ్యెను. ౧౩౨౧ ఫ లో ౩౮౫ నిరపరాధులు మూడుసార్లకన్న హెచ్చు న్యాయస్థానములకు హాజరు కావలసివచ్చెను. కాని ౧౩౩౯ ఫ లో ఇట్టివారి సంఖ్య ౬౧౨ ఉండెను.

ఈ గడచిన సంవత్సరములలో న్యాయశాఖయందు జరిగిన సంస్కరణములు ఈ నివేదికయందు దిగువ ౧౫ శీర్షికలలో వివరింపబడినవి:—

(౧) న్యాయశాఖను కార్యనిర్వాహక శాఖ నుండి వేరు చేయబడెను

(౨) అధికారుల నియామక నిబంధనలలో మార్పులు చేయబడెను

(౩) హైకోర్టునకు శ్రీ నిజాం ప్రభువుగారిచే అధికార పత్రము ప్రసాదింపబడెను

(౪) న్యాయస్థానములను మార్గము [illegible] పుటముగాను సివిలు జస్టిసు కమిటీయొక్క సూచనల తీర్మానములను, అనుసరించి సర్క్యులరు [గస్తీ] జారీ చేయబడెను

(౫) దావా దరఖాస్తు మార్పు చేయుటకై రికార్డు యిచ్చు పద్ధతి తొలగింపబడెను

(౬) బ్రిటిషు ఇండియాలోని అంకెలతో సులభముగ పోల్చి చూచుటకు వలయు రిజిస్టరులు తయారు చేయబడెను

(౭) వార్షిక నివేదిక మానా సంయుక్త రాష్ట్రము ల నివేదికతో పోల్చుటకు వీలు కలుగునట్లు మార్చబడెను

(౮) శాసనము ననుసరించి నిబంధనలు చేయబడెను

(౯) స్మాలు కాజు కోర్టు (అదాలతు ఖఫీఫా) స్థాపింపబడెను

(౧౦) జడిషల్ ఎక్స్ ఆపివేయబడెను

(౧౧) న్యాయవాదుల పరీక్షా పరిమాణము హెచ్చింపబడెను

(౧౨) హైకోర్టులోని గ్రంథాలయమున పుస్తకముల సంఖ్య హెచ్చెను

(౧౩) క్రింది న్యాయస్థానముల యొక్క తనిఖీ పద్ధతిలో మార్పులు చేయబడెను.

ఇంతియకాక ఈ సంస్కరణములు అమలులో నుంచి శాఖకు అభివృద్ధి పరచుటకు దిగువ పద్ధతులు సూచింపబడినవి:—

(౧) ఈ శాఖలో పనులు చేయువారిచే చేర్చుకొనుటకు నియామక నిబంధన లింకను సంస్కరించవలసి యున్నది

(౨) హైకోర్టునకు అధికారులను తొలగించుటకును, నియమించుటకును, మార్చుటకును అధికారమొసగవలయును

(౩) పరిశీలనాధికారిని [స్పెషల్ ఇన్స్పెక్టింగు ఆఫీసరు] నియమించుటవసరము

(౪) న్యాయస్థానములకు భవనములు బహు త్వరగా నిర్మింపవలయును,

(౫) స్మాలు కాజు కోర్టు మొదలగువాని [అదాలతు ఖఫీఫా] తో దివాని [సివిల్] పని గైకొనగూడదు

(౬) వాక్యముల రిజిస్టరు సిద్ధపరచవలయును

(౭) న్యాయస్థానములయందు కాపలా [పహరా] యేర్పాటు చేయుటవసరము

(౮) ప్రాసిక్యూటరుల నియమింపవలయును

(౯) రిజిస్టరులు, మిసలు [ఫైలు] కాగితములు మొదలగు వాని నిబంధనలు సవరించవలసిన మార్పులు చేయవలయును

(౧౦) క్రింది న్యాయస్థానముల తనిఖీ సిద్ధపరచవలయును

(౧౧) అప్పీలుల నియమించు నిబంధనలు అమలులో నుంచవలయును

(౧౨) న్యాయస్థానముల ఎల్లలు మాలు శాఖ సరిహద్దుల ప్రకారముగాక ప్రత్యేకముగ విభజించబడి యుండవలయును

(౧౩) కోర్టుల ఖర్చుల [నాజం దారుల్ కజా] హైకోర్టుకు సంబంధముగ ఆజ్ఞ గావించు అధికారిగ నియమింపవలయును

(౧౪) న్యాయశాఖలలో సివిలు జస్టిసు కమిటీ సూచనల ననుసరించి అభియోగముల కాలపరిమితి తగ్గించుటకు గాను మార్పులు చేయవలయును

(౧౫) హైకోర్టు న్యాయమూర్తుల ఉద్యోగ కాలపరిమితి హెచ్చించుటకు బదులు ఒకటి రెండు సారుల అనుభవము [illegible]

(౧౫) [illegible]

(౧౬) [illegible]

(౧౭) [illegible]

[illegible]

[illegible]

[illegible]

[illegible]

ఆంధ్ర సోదరులకు విజ్ఞప్తి

[illegible]

[illegible]

ఆంధ్ర [illegible] సంఘము [illegible] [illegible] — ౪ — ౦	[illegible] రామకృష్ణారావు బి. ఏ. ఎల్. ఎల్. బి. అధ్యక్షుడు. [illegible] ప్రతాపరెడ్డి, బి. ఏ. బి. ఎల్. ; [illegible] హనుమంతరావు, కార్యదర్శులు.

తృతీయాంధ్ర మహాసభ

కొల్లాపురము

[illegible]

౧. శ్రీయుత [illegible] గారు, [illegible] వకీలు — అధ్యక్షుడు

౨. శ్రీయుత [illegible] గారు [illegible] వకీలు, — ఉపాధ్యక్షులు

౩. శ్రీమాన్ [illegible] గారు [illegible] — ఉపాధ్యక్షులు

౪. శ్రీయుత [illegible] నరసింహాచార్యగారు, డాక్టరు కార్యదర్శి

౫. „ „ [illegible] వేంకటరావుగారు, వకీలు, సహాకార్యదర్శి

౬. „ „ [illegible] కృష్ణయ్యశెట్టి గారు [illegible]

౭. „ „ [illegible] శెట్టిగారు, [illegible]

౮. [illegible] రావుగారు, [illegible]

౯. [illegible] గారు [illegible]

ఆంధ్రులయున్నతపాఠశాలానిధి

([illegible]) వరకు

వాగ్దానములు

	రూ. అ. పై
వెనుకటిది.	[illegible]
శ్రీయుత [illegible] రెడ్డి [illegible] రెడ్డి గారు [illegible]	[illegible]
„ కృష్ణస్వామి [illegible] గారు, [illegible]	[illegible]
[illegible] వెంకట [illegible] గారు	[illegible]
మొత్తము రు.	[illegible]

వసూళ్లు

	రూ. అ. పై
వెనుకటిది.	[illegible]
శ్రీమాన్ [illegible] గారు	[illegible]
„ [illegible] గారు	[illegible]
మొత్తము రు.	[illegible]

సు. ప్రతాపరెడ్డి
మా. హనుమంతరావు
కార్యదర్శులు.

ఆర్యసమాజము కేసు తీర్పు

రు ౧౫౦ లు జుర్మానా విధింపబడెను

సోమవారమునాడు మధ్యాహ్నము సికింద్రాబాదు సెకండు మెజిస్ట్రేటులగు పి. కె. అండర్సన్ ఎం. బి. ఇ. గారి యెదుట ఆర్యసమాజము కేసు విచారణ జరిగెను. శ్రీ నారాయణరావు గారు బి. ఎ. బి. ఎల్ ఆర్యసమాజ పక్షమున వాదించుచు ఆర్యసమాజమొక సంస్థయగుటయు ఇంతవరకు యూరేగింపు తీయుటకెవ్వరిదైనను అనుమతి గైకొనలేదనియు, ఈ యూరేగింపునందు ఈ సమాజమువారు కొందఱు మాత్రమే గూడి నగరములోనికి వెడలిరనియు, అందుకై రెసిడెన్సీనుండి పోవలసి వచ్చెననియు, తెలిపిరి. దానిపై మెజిస్ట్రేటు రెసిడెన్సీ బజారుల నుపయోగించుటకు అనుమతి లేకుండ యూరేగింపు తీయరాదని ఉత్తరువు గావించెనా యని వకీలుగారిని అడిగెను. దీనికి రెసిడెన్సీబజారుల నుపయోగించుట నిషేధించెనని గాని తాము ప్రజలహక్కుల సంరక్షణ గూర్చియే వాదించుచున్నామనియు వకీలుగారు బదులిడిరి. అంత మెజిస్ట్రేటు ఆర్యసమాజమునందలి రు ౧౫౦ లు జుర్మానా వసూలు చేయవలయునని తీర్పు గావించెను. అప్పుడే ఆర్యసమాజ కార్యదర్శులగు చందూలాలుగారు జుర్మానా మొత్తము చెల్లించిరి.

(ఎచ్. ఎ. ఎస్)

జాతీయపతాక వందనోత్సవము

సికింద్రాబాదులోను, రెసిడెన్సీలోను, జరుగుట

ఏప్రిల్ ౨౬.వ తేది ఆదివారము నాడుదయము ౭ గంటలకు అఖిల భారత కాంగ్రెసు కార్యవర్గపు ఆదేశాను సారము హుమ్మాయుంగంజులో జాతీయ పతాక వందనోత్సవము సలుపబడెను. ఇందు సుమారు ౨౦౦ మంది స్త్రీపురుషులు పాల్గొనిరి. వాలంటీరుల పెరేడు మున్నగునవి జరిగిన పిమ్మట ౭-౧౫ గంటలకు జాతీయ పతాకము నెత్తబడెను. శ్రీమతి జానపాటి సీతారామమ్మ గారు వందనము గైకొనిరి.

సికింద్రాబాదు

ఆదివారము నాడుదయము జాతీయపతాక వందనోత్సవము జరిగెను. గాంధీ మహాత్ముని పటమును, జాతీయ పతాకమును, పట్టుకొని వలంటీరులును, ఇతరులును యూరేగిరి స్వామి నారాయణానందగారు ధ్వజారోహణము గావించి వందనము గైకొనిరి. పిమ్మట స్వామి నారాయణానంద, డాక్టరు ఎ. కె. మూర్తి, మోహన్‌లాలు గారలు ఉపన్యాసము లొసగిరి.

(ఎచ్. ఎ. ఎస్)

"హైదరాబాదు స్వతంత్రరాష్ట్ర ముగ నుండవలెను"

మౌలానా ఖుత్బుద్దీన్ వాలీగారి అభిప్రాయము

ఆగమనము

ఆదివారము నాడుదయము ౧౧-౧౫ గంటలకు ఫరంగీ మహాలు నివాసులును, లక్నోలో జరిగిన అఖిలభారత ముస్లిం జాతీయ పక్ష మహాసభ సన్మాన సంఘాధ్యక్షులును, అగు మౌలానా కుత్బుద్దీన్ అబ్దుల్ వాలీగారును, లక్నో నివాసులగు మౌలానా అల్తాఫు రహమాన్ గారును, ఔరంగాబాదు నుండి మన్మాడ్ పాసెంజరులో వచ్చిరి. కాచెగూడ స్టేషనునందు కొందఱు ముసల్మానులు వీరికి స్వాగత మొసగిరి. విరామానంతరము వీరు చాదర్‌ఘాటులో నుండెదరని తెలియుచున్నది.

స్టేషనునందు హైదరాబాదు న్యూస్ సర్విసు ప్రతినిధి మౌలానాగారి అనుచరులతో సంభాషించుచుండగ ముగ్గురు అపరాధ పరిశోధన శాఖోద్యోగులు వచ్చి వారితో నేవిషయము విచారించరాదనియు, ఏదేని విచారించదలచిన తమసమక్షముగ విచారింపవలయుననియు, మరియు తమ ప్రతినిధిని పేరు చెప్పవలెనని, విజిటింగు కార్డు తమకొసగవలెనని, బలవంతపెట్టిరి. దీనిపై ప్రతినిధి తన పేరు చెప్పెను.

సంభాషణ

లక్నోయందు జరిగిన అఖిలభారత ముస్లిం జాతీయ పక్ష మహాసభ సన్మాన సంఘాధ్యక్షులగు మౌలానా కుత్బుద్దీన్ వాలీగారికిని దక్కన్ క్రానికల్ హైదరాబాదు న్యూసు సర్విసు ప్రతినిధికిని జరిగిన సంభాషణ జరిగెను.—

ప్రశ్న:—మీరాక ఉద్దేశ మేమి?

జవా.—నేను హైదరాబాదు నగరమునకు బంధువులను, మిత్రులను, దర్శించుటకై వచ్చితిని.

ప్ర:—మీరు లక్నోనుండియే వచ్చుచున్నారు కాన ముస్లిం జాతీయ పక్షమహాసభ గూర్చి మీ అభిప్రాయము తెలిపెదరా?

జవా.—అయ్యది ప్రతినిధులతో గూడుకొనిన మహాసభ మొదట అది జయప్రదముగ జరుగునో లేదోయని భయపడితిమి కాని నేను మహాసభ జయప్రదముగ జరిగెనని తెలుపుటకు సంతసించుచున్నాను. ఇందుపాల్గొనిన సుమారు ౭౫౦ మంది ప్రతినిధులు జైలు కష్టముల ననుభవించిన వారే కనుక వీరిని ముసల్మానుల ప్రతినిధులని చెప్పవచ్చును. భారతదేశ భవిష్యత్తు వీరిపైననే ఆధారపడి యున్నది.

ప్ర:—రెండవ రౌండు టేబిలు మహాసభ జరుగుటకు మున్నే హిందూ ముస్లిం ఐక్యత సాధ్యపడునని మీరు తలంచెదరా?

జవా:—హిందూముస్లిం ఐక్యతగూర్చి అనేకసారులు ఆశకలిగెను కాని ఆయాశలన్నియు నిరర్థకము లయ్యెను. అయినను భూపాలు నవాబుగారి సహాయమున నీసమస్య పరిష్కరింపబడగలదు. మొదలు ముసల్మానులలో జాతీయపక్షమువారును, ఇతర పక్షములవారును సఖ్యపడవలయును. పిమ్మట హిందువులతో నేకము కావలయును,

ప్ర:—మౌలానా షౌకతలీగారి వైఖరిగూర్చి మీ అభిప్రాయమేమి?

జవా:—మౌలానా షౌకతలీగారు దేశమునకై పాటుబడినట్టి మహాపురుషులు. నేను వారిని ముసల్మానుల నాయకశ్రేష్ఠునిగ దలచి హృదయపూర్వకముగ గౌరవింతును. ఇపుడు వారుకొందఱి వశమై యుందున్నారు. కనుకనే వారిలో యీమార్పు కలిగినది. వస్తుతము నేను వారిభావము లనేకము గ్రహించలేను. కాని వారు త్వరలో మార్పుగలిగి స్వదేశముక్తికై పోరాడెదరనియు తలంచుచున్నాను.

ప్ర:—సర్ మహమ్మదు షఫీగారి ముస్లిం రౌండుటేబిలు సభా సూచనతో మీరేకీభవించెదరా?

జవా.—సర్ మహమ్మదు షఫీగారి సూచననే నంగీకరించెదను. ముస్లిం రౌండుటేబిలు సభ జరుపు విషయమున నేను షఫీగారికిని, సర్ అలీ ఇమాంగారికిని, వ్రాసియున్నాను. నేనీవిషయమున సాధ్యమగునంత కృషిసల్పి ఈ కార్యము సఫల పరచుటకు ప్రయత్నించెదను.

— ఈ రాష్ట్రముగూర్చి మీ అభిప్రాయమేమి? ఈ రాష్ట్రము సమాఖ్యలో చేరవలయునని మీరు కోరెదరా?

జవా:—నాకు నిజాంరాష్ట్రముతో సంబంధము గలదు. ఈ రాష్ట్రమునకు ఇతర సంస్థానములకన్న ప్రత్యేకత్వమును, నాయకస్థానమును, కలదు. కాన నీరాష్ట్రము బ్రిటిషు ఇండియాలో సరిసమానమైన హక్కులు కలిగియున్నట్టి స్వాతంత్ర్య రాష్ట్రముగ నుండవలయునని కోరెదను.

(ఎచ్. ఎ. ఎస్)

గోలకొండపత్రిక
ప్రజోత్పత్తి నామ సంవత్సర వైశాఖ శు॥ ౧౨
బుధవారము

మన న్యాయశాఖ

మన న్యాయ శాఖయొక్క ౧౩౩౭ ఫ. నివేదిక ఇటీవల ప్రకటింప బడినది. ఇందుగల తేదీలను బట్టి చూడ ఈ నివేదిక ౧౩౩౮ ఫ. లోనే వ్రాయబడినట్లు గన్పట్టుచున్నది. కాని ఇది ఈ సంవత్సరము (౧౩౪౦ ఫ.) అర్దిబెహస్తు నెలలో ప్రకటింప బడినది. ఇట్టి యాలస్యమునకు కారణ మేమో నివేదింప బడలేదు. అయినను ఇతర విషయములతోపాటు సకాలమున నివేదిక ప్రకటించుట గూర్చి కూడ ఉన్నతాధికారులు శ్రద్ధ వహించెదరని నమ్ముచున్నాము.

౧౩౩౭ ఫ. నివేదిక యందు కేవల మా సంవత్సరము యొక్క అభియోగములకు సంబంధించిన అంకెలు, వాని వివరములు, న్యాయాధికారుల హెచ్చు తగ్గులు, ఆదాయ వ్యయములే గాక గత పది సంవత్సరములలో న్యాయశాఖ యందెట్టి మార్పులు జరిగెనో, ఇదాను సారము ముందెట్టి పద్ధతు లవలంబించ వలయునో, వివరింప బడినది. దీనిపై న్యాయ, పోలీసు శాఖల కార్యదర్శులగు నవాబు అక్బరు యార్జంగు బహాదురు తమ అభిప్రాయమును వెల్లడించి యున్నారు. అది స్థలాంతరమున ప్రకటింప బడినది. దీనిని బట్టి చూడ నివేదికా కాలమున అభియోగముల సంఖ్య హెచ్చెననియు, ౧౩౨౭ ఫ. లో నున్నంత మంది న్యాయాధికారులే యున్నను తీర్పు గావింపబడిన అభియోగముల సంఖ్య అధికముగ నున్నదనియు, దివానీ మొకద్దమాల కాల పరిమితి తగ్గించుట గూర్చి శ్రద్ధ వహించ వలసి యున్నదనియు, తేట పడుచున్నది. సివిలు కేసులు బ్రిటిషు ఇండియాలో కంటె త్వరగా పరిష్కరింప బడుచున్నవి. ఇచట న్యాయశాఖను కార్య నిర్వాహక శాఖనుండి విడదీయుటచే జిల్లా న్యాయాధికారులకు కార్యభారము తగ్గినను స్వల్ప కాలములో పరిష్కరింపబడ కుండుట చోద్యముగ నున్నది. ఇదే విషయము ఇటీవల ప్రచురింపబడిన హైదరాబాదు బ్యాంకింగు ఎంక్వయిరీ కమిటీ రిపోర్టునందు సూచింప బడినది. కనుక న్యాయశాఖవారు పర్యాలోచించి తగు నిబంధనలు గావించుట శ్రేయస్కరము.

౧౩౨౮ ఫ. నుండి ౧౩౩౭ ఫ. వరకు న్యాయశాఖయందు జరిగిన సంస్కరణములలో ఉన్నత న్యాయస్థానమునకు శ్రీనిజాం ప్రభువుగా రధికార పత్రము (Charter) నొసంగుట, న్యాయశాఖను కార్య నిర్వాహక శాఖనుండి విడదీయుట, జుడిషల్ పరీక్షను రద్దుచేయుట, సివిలు జస్టిసు కమిటి సూచనల ప్రకారము గస్తీ జారీచేయుట, అనునవి ముఖ్యమైనవి. అందు న్యాయశాఖను కార్య నిర్వాహక శాఖనుండి విడదీసి న్యాయ విచారణయందు ప్రజలకు పరిపూర్ణావకాశము కలిగించుట ఎన్నదగిన విషయము. ఈ విషయము గూర్చి ౧౩౩౬ ఫ. నివేదిక విమర్శించు నపుడు సవిస్తరముగ చర్చించి యున్నాము. కాన నిచట చర్వితచర్వణమే యగును.

ఇక నివేదికయందు ముందు సంవత్సరము లకై సూచింపబడిన సంస్కరణముల గూర్చి విచారింతము. ఇందు కావలసిన ౧౮ విషయములలో ఒకదాని గూర్చియే—ముఫ్తీ నియామకము గూర్చియే—న్యాయశాఖా కార్యదర్శులు సందేహము గనబరచిరి. అదియే కొన్నాళ్లనుండి మన మౌల్వీల అసంతృప్తికి కారణమగుచున్నది. నాజం దారుల్ ఖజా గను, ముఫ్తీగను ఒక అధికారినే నియమించి ప్రధాన న్యాయమూర్తులు సూచించినట్లు అట్టి అధికారి న్యాయస్థానమును ఉన్నత న్యాయస్థానము యొక్క శాఖగా నుంచుట కొంత వఱకు సమంజసముగ నుండవచ్చును. అయినను ప్రజల కందఱికిని ఒకేవిధముగ న్యాయము గావించ వలసిన న్యాయశాఖవారే ఒకమతము గూర్చి ప్రత్యేకముగ నేర్పాట్లు జేయుట, ఇతర మతస్థుల అసంతృప్తికి కారణము గావచ్చునని తలంచెదము. పూర్వపు కాలములును పద్ధతులును, గతించినవి. ప్రతి రాజ్యమునందును నవీనభావము లుదయించు చున్నవి. నిజాము రాష్ట్రము నందును క్రొత్త భావములు ఉద్భవించుచుండలేదని తలంచుట పల్యదూరము. పరిపాలనమునందు వివిధ మతస్థులకు సమానమగు ననుకూలము లుంచుట ఆధునిక రాష్ట్రముల రాజ్యాంగములందు ముఖ్యతత్త్వమని సూచించుచున్నాము.

ఈ సందర్భమున ప్రధాన న్యాయమూర్తులగు నవాబు మిర్జాయార్జంగు బహాదురును ప్రశంసింపక నుండజాలము. వీరీ పదవిపై నియోగితులై దాదాపు ౧౩ సంవత్సరములు కావచ్చినది. నివేదికయందు సూచింపబడిన సంస్కరణములు వీరి కాలముననే జరిగినవి. వీరి ప్రయత్న ఫలితముగనే ప్రస్తుతము న్యాయశాఖ సక్రమ పద్ధతులపై నడచుచున్నది. ఇట్టి సమర్థులైన ప్రధాన న్యాయమూర్తులుండుట నిజాం రాష్ట్రము యొక్క అదృష్టవంతమని చెప్పదగును.

బక్రీదు పండుగ

బుధవారము గడచిన ౨౦—హైదరాబాదు సికింద్రాబాదు పట్టణములయందు బక్రీదు పండుగ శాంతముగ గడచినది. పోలీసువారు తగు యేర్పాట్లు గావించిరి. అనేక స్థలములయందు పోలీసువారు కావలి కాయుచుండిరి.

స్థానిక వార్తలు

అ. భా. మహారాష్ట్ర సాహిత్య పరిషత్సభ

ఈ మహాసభ వివేకవర్ధని థియేటరునందు మే నెల ౭ వ తేది నుండి ప్రారంభమై మూడురోజులు జరుగును. డాక్టరు ఎస్. వి. కేట్కరు ఎం. ఏ. పి. ఎచ్. డి. గారధ్యక్షులుగ నెన్నుకొనబడిరి.

పికెటింగు ఆపుదల

సికింద్రాబాదులో బక్రీదుపండుగ సందర్భమున హిందూ మూస్లిం ఐక్యతకు భంగము కలుగకుండుటకుగాను కల్లంగడులవద్ద జరుగుచున్న పికెటింగు ఆపుదలచేయబడినది.

(ఎచ్. ఎన్. ఎస్.)

రైల్వే కార్మికుల మహాసభ

శ్రీ నిజాం రైల్వే కార్మికుల మహాసభ మేనెలలో జరుగునని తెలియుచున్నది.

రైల్వే కార్మికుల పక్షమున సమర్పింపబడిన మెమొరాండంపై రైల్వే ఏజెంటుగారికిని, కార్మిక సంఘాధ్యక్షులగు వి. వి. గిరిగారికిని, ఉత్తర ప్రత్యుత్తరములు జరుగుచున్నవి. త్వరలోనే తగుజవాబు దొరకునని తలంచబడుచున్నది.

వరవ లక సంఘ సమావేశము

ఏప్రిల్ ౨౯ వ తేది శనివారము సాయంత్రము ... వారి సంఘము యొక్క అసాధారణ సమావేశము జరిగెను. ఇందు ఆవార్యమ్మావు పట్టీపై చర్చ జరిగెనని తెలియుచున్నది.

(ఎచ్. ఎన్.)

ఆంధ్రోన్నత పాఠశాల సహాయము

స్థాపింపబడనున్న ఆంధ్రోన్నత పాఠశాల సహాయనిధికై నాడు మే నెల ౯ వ తేదినుండి ౧౪ వ తేదీవరకు హైదరాబాదునందు రెండు నాటకములను సికింద్రాబాదునందు రెండు నాటకములను ఆంధ్రభాషలో ప్రదర్శింపబడును. సుప్రసిద్ధాంధ్ర నటులగు స్థానం నరసింహారావు, ఘంటసాల రాధాకృష్ణయ్య ఉప్పులూరి సంజీవరావు గరలీ నాటకములందు పాత్రలు వహించెదరు. రెండు వేల రూపాయల వ్యయముపై ఏ ప్రసిద్ధ నటులను పిలిపించుచున్నారు.

(ఎచ్. ఎన్.)

ఉస్మానియా విశ్వవిద్యాలయ భవనములు

ఉస్మానియా విశ్వవిద్యాలయ భవనముల నిర్మాణ విషయమై కొంత సందేహము గలదనియు ప్లాన్ సుకొను వందు ... మొదలగునవి జరుగదనియు ... కాని ఇంకొకని స్థలమందుకొని నిర్మింపబడవచ్చుననియు, తెలియుచున్నది.

(ఎచ్. ఎన్.)

మరియిద్దరు న్యాయమూర్తులు

స్థానిక హైకోర్టునందు మరియిద్దరు న్యాయమూర్తులు నియమింపబడుదురని వదంతి బయలుదేరినది. (ఎచ్. ఎన్.)

కాలమాన నివేదిక

ఖుర్దాదు నెల ౨౦ తేది శనివారము వారమున వాతావరణ మూర్పుగ నుండెను. వేసగికి సరిపడు కోతలు జరుగుచున్నవి. ప్రజలు భూముల సిద్ధపరచుచున్నారు. ఔరంగాబాదు, బీదరులో తప్ప మిగత అన్ని జిల్లాలలో వడ్లు యున్నంతి కలవు. మెదకు, నల్లగొండ, వరంగల్లు, కరీంనగరు జిల్లాలలోని కొన్ని భాగములలో కొత్తల మేత ... కలదు. పశువ్యాధి కాందేశ్, ... , ... మహబూబునగరు నల్లగొండ, వరంగల్లు జిల్లాలలో గలవు. ... ధరలు ... ౨౦ సేర్లు విక్రయింపబడినవి.

వివిధవార్తలు

మహాత్మునకు వాణిజ్య సంఘము వారి గౌరవము

భారత వాణిజ్య సంఘము వారు బొంబాయినందు ఏప్రిలు ౨౭ వ తేదిన సభ చేసి గాంధీ మహాత్ముని తమ సంఘముయొక్క గౌరవసభ్యునిగా నెన్నుకొనిరి

జాతీయపతాకపు వర్ణములు

బొంబాయినందు శ్రీమతి సరోజినీదేవిగారు జాతీయ పతాక వందనోత్సవ సందర్భమున జాతీయ పతాకమునందలి త్రివర్ణము లగూర్చి వివరించిరి. ఎఱ్ఱరంగు దేశముకొఱకు ప్రాణము లర్పించిన వీరుల రక్తమువలెను అనుపమ్మరణము దేశీయుల అశయములను వెల్లడించునవియు, తెల్లనిరంగు శాంతి, పవిత్రతయందు మనకుగల విశ్వాసము గనపరచుననియు, తెలిపిరి

రౌండుటేబిలు సభ మహాత్ముని షరతులు

సైనికవ్యయమును తగ్గించుట సంస్థానముల ప్రజలకు రక్షణ సంపూర్ణ ఆర్థిక స్వాతంత్ర్యము, దేశము యొక్క ఋణములను గూర్చి విచారణ అను ఈనాలుగు ముఖ్యముగా నెరవేరకపోని యెడల లండనులో జరుగనున్న రౌండుటేబిలు సభకు వెళ్లుటనుగూర్చి ఆలోచించుటకు గూడ అవకాశము లేదు” అని మహాత్ముడు ప్రాకృతముగ (?) ప్రభుత్వ బొంబాయికి వచ్చినప్పుడు మహాత్ముడు యొక్క ప్రభుత్వమునకు దీనిని ప్రకటనముగ తెల్పగా వారికి ... మహాత్ముడు కోరెను. మహాత్ముడు లండనుకు వెళ్లెడి తేదీ నింకను నిర్ణయించుటకు కాంగ్రెసు కార్యవర్గసభలో ఆయుధకరవిచారణ, నిశ్చయముగ నిర్ణయించెను” అని ౨౭ వ తేదీ బొంబాయి క్రానికలు పత్రికలో ప్రకటింపబడెను.

ఇండియన్ సాంధర్స్టు స్కీము

ఇండియన్ సాంధర్స్టు స్కీము నిర్ణయము సంఘమునందు సర్ శివస్వామి అయ్యరు, డాక్టరు మూంజేగారలు సభ్యులుగ చేర్చబడిరని తెలియుచున్నది

బ్రిటిషు కార్మికులు: భారతదేశము

స్కార్బరో (ఇంగ్లండు) యందు జరిగిన స్వతంత్ర కార్మిక పక్ష మహాసభయందు భారతదేశము గూర్చి తీర్మానము చేయబడెను, సభవారు భారతదేశ స్వాతంత్ర్య హక్కును అంగీకరింపక ప్రభుత్వవిధానమును తీవ్రముగ విమర్శించిరి. గాంధీ ఇర్విన్ ఒడంబడిక ప్రకారము ఖైదు విడుదలకాని సత్యాగ్రహఖైదీల విషయమై సభలో తీర్మానము ప్రాక్వేగారు ప్రతిపాదించిరి. (?) ప్రొ. ... గారు సందేశము గనబరచిరి

మహాత్ముని బహిష్కరించవలయునా?

ఏప్రిలు ౨౭ తేదీన వారి ఆంగ్ల పత్రికలో ఉపన్యాసము కన్వర్వేటివు పార్లమెంటు సభ్యులైన ... కన్సర్వేటివు లండను బహిష్కరించవలెనని ... నిర్ణయించుచున్న ఇండియాలో ప్రభుత్వము విధానమును తీవ్రముగ ఖండించిరి మహాత్మ గాంధిగారిని కన్సర్వేటివు లందరు ... బహిష్కరించుటకు కన్సర్వేటివు పక్షము వారందరును ... ఇదియే ఉపన్యాసమును ... మహాత్మ గాంధిగారిని ఇంగ్లండుకు రమ్మనగా వారెంటను ... రాజద్రోహులని గాంధిగారిని బహిష్కరించవలెనని ... ప్రకటించుచున్నారు

జవహరలాలుగారి అభయము

స్వదేశ సంస్థానముల ప్రజల సౌకర్యము లగూర్చి కాంగ్రెసు కార్యవర్గము వారు శ్రద్ధగ యోచించుచున్నారని ఆభయము పలుకుచు పండిత జవహరలాలుగారు సంస్థాన ప్రజా సభ కార్యదర్శియగు శ్రీ ... మాధ్యాగారికి లేఖ వ్రాసిరి.

బక్రీదుపండుగ ఏర్పాటులు

బక్రీదుపండుగ సందర్భమున శాంతిభద్రతలకు భంగము కలుగకుండ ఢిల్లీలో పోలీసువారు తగు ఏర్పాటులను చేసిరి నగరములోని అనేక ప్రదేశములందు పోలీసువారుంచబడిరి గోవులు ఒకయొక్క ప్రదేశమునందు మాత్రము కప్పబడెను, హిందువులు ముసల్మానులు కలసి శాంతియుతముగ పండుగను జరుపుకొనుటకు కాంగ్రెసువారి ... ఢిల్లీలో నీసారి శాంతియుతముగ జరిగినది యని తెలియుచున్నది.

ఇతర ... నగరముల యందు ... శాంతముగ జరిగెను.

గాంధీ మహాత్ముని ప్రయత్నము

ఇండియా ప్రభుత్వ కార్యదర్శితో ఉత్తర ప్రత్యుత్తరములు జరుపుచుండుట

మూడవ పార్టీకి విక్రయింపబడిన భూములను రైతుల కిప్పించుటకై ప్రయత్నించుచుండుట

గాంధీ మహాత్ముడు ఇండియా ప్రభుత్వ కార్యదర్శియగు ఎమర్సన్ గారితో ఉత్తర ప్రత్యుత్తరములు జరుపుచున్నారని తెలియుచున్నది. రాజీనామా నిచ్చిన యుద్యోగుల తిరిగి యుద్యోగములందు చేర్చుకొనకుండుట గూర్చియు, జప్తు చేయబడిన భూముల తిరిగి ఇవ్వకుండుట గూర్చియు, గాంధీ మహాత్ముడు ఎమర్సన్ గారికి వ్రాసెనట. ప్రభుత్వము వారు గాంధీ ఇర్విన్ ఒడంబడికను పాటించుచున్నారా లేదాయనియు, లేనిచో శాసనోల్లంఘనము మరల ప్రారంభించుటకు తగిన కారణము కలదాయనియు, గాంధీ మహాత్ముడును, సర్దారు పటేలు గారును, ఆలోచించుచున్నారట.

రైతులతో సంభాషణ

మహాత్ముడు బార్డోలీ తాలూకాలో ప్రభుత్వము వారిచే జప్తుచేయబడి మూడవపార్టీ కమ్మిన భూస్వాములందరితో ఈనెల ౨౬ వ తేదిన సంభాషించెను వారికి తగిన సహాయము చేయుదునని వాగ్దాన మొసగెను. ఇంతియకాక రాజీనామా లిచ్చిన గ్రామోద్యోగులతోను, ప్రసంగించెను

సర్దారు గార్గారి సమ్మతము

బొంబాయి నివాసులగు సర్దారు గార్డాగారు బార్డోలీ తాలూకాలో జప్తుచేయబడిన భూములను కొనియుండిరి ఇప్పుడు దాని విలువ రెండులక్షలైనను, తనకు ౧౨ వేల రూపాయి లొసగినచో ఇచ్చివేసెదనని పటేలుగారితో తెలిపిరి. పార్సీలనుకూడ భూముల నిచ్చివేయుటకై పటేలుగారు ప్రోత్సహించుచున్నారు.

సంచారము

గాంధీ మహాత్ముడు ఏప్రిల్ ౨౭ వ తేదిన సూర్యోదయాత్పూర్వము బోర్సదుకు చేరెను వారచు స్టేషనందు దర్బారు గోపాల్దాసుగారు మీరిశేన్యాగతమొసగిరి కార్యాసంరంభము చెంది ఉదయ ప్రార్థనలు జరుపుకొని మోటారు పై బోర్సదుకు వచ్చిరి గాంధీ ఇర్విన్ ఒడంబడిక షరతు లెంతవరకు పాటింపబడుచున్నవో కనుగొనుటకై మహాత్ముడు కైరా జిల్లాలో పర్యటనము చేయుచున్నాడు

అన్సారిగారి సూచన

హిందూమహమ్మదీయ కలహములను ఇతర కలహమ్పర్ధలను శాంతింప చేయుటకై అన్సారి గారొక సమాధాన సంఘమును నియమింపవలెనని చెప్పిరి. ఈసమాధాన సంఘము నకు గాంధీమహాత్ముడు అధ్యక్షుడుగా నుండవలెను భోపాలు నవాబుగారు మహమ్మదీయుల ప్రతినిధిగా నుండవలెను. మదనమోహన మాలవ్యగారు హిందూసంఘ ప్రతినిధిగా నుండవలెను. అంబేద్కరుగారు నిమ్నజాతుల ప్రతినిధిగా నుండవలెను సర్ ఏ. పి. పాత్రోగారు బ్రాహ్మణేతరుల ప్రతినిధిగా నుండవలెను డాక్టరు దత్తాగారు క్రైస్తవులకును గిడ్నీగారు ఆంగ్లోయిండియనులకు ప్రతినిధులుగా నుండవలెను. ఈవిషయమై మహాత్మా గాంధిగారితో అన్సారీగారు మాట్లాడగా మహాత్ముడంగీకరించెను.

వాడపల్లి కాల్పులు: మహాత్ముడు

వాడపల్లిలో ఈమధ్య కాల్పులను గూర్చి న్యాయపతి సుబ్బారావు పంతులుగారి సంఘమువారి నివేదికను పూర్తిగ ప్రకటించుచు గాంధిమహాత్ముడు ఈవారము యంగు ఇండియా పత్రికలో నిట్లు వ్రాసెను:— “నేను జరుగుచుండి మరు దక్షిణప్రతి యందియు, దక్షిణ దేశమున పోలీసువారు హద్దు మీరిన ప్రవర్తనను గూర్చి అనేకఫిర్యాదులు వినియుంటిని. దక్షిణదేశము లోపల అందును ఆంధ్రదేశము లోపల ఇండియాలో నింకెచటను ఇంత దౌర్జన్యము జరిగియుండలేదు. ఈ నివేదిక నందరు చదివి తగినచర్యకు గడంగవలసి యున్నది ”

జాతీయపతాకవందనోత్సవము జరిపిన హైద్రాబాదునుండి వెడల గొట్టబడుదురా?

బి. ఎస్. రామస్వామిగారికి రెసిడెన్సి బజారుల మాజిస్ట్రేటు హెచ్చరిక

నిన్న (ఏప్రిల్ ౨౮ వ తేది) ౧౧ గంటలకు రెసిడెన్సి బజారుల జిల్లా మాజిస్ట్రేటు హామ్మతుగంజునందు ఏప్రిల్ ౨౬ వ తేది ఆదివారము నాడు జాతీయపతాక వందనోత్సవము జరిపిన ప్రదేశమును పరీక్షించెను. మాజిస్ట్రేటు రామకృష్ణ ధూతుగారిని ఈయుత్సవమున నెంతమంది పాల్గొనిరని అడుగ ధూతుగారు నాలుగునుండి అయిదు వందలమంది యుండిరని జవాబొసగిరి. కాని మాజిస్ట్రేటుగారి వెంటనున్న సి. ఐ. డి. ఉద్యోగి దీనిని ఖండించెను. దానిపై రామకృష్ణధూతు గారు నాటి యుత్సవ ఛాయాపటమును జూచి తాము జెప్పిన నాలుగు వందలమంది యున్నట్లు నిరూపించుటకు మాజిస్ట్రేటుగారిని కోరిరి.

తరువాత మాజిస్ట్రేటుగారికిని, బి. ఎస్. రామస్వామి (పూర్వపు సత్యాగ్రహి) గారికిని, ఈక్రింది సంభాషణ జరిగెను:—

ప్రశ్న: మీరు నాటి యుత్సవమునకు నాయకులుగ నుంటిరా?

ఉత్త: ఔను.

ప్రశ్న: అధ్యక్షులెవరు?

ఉత్త: సీతారామమ్మగారు.

ప్ర: ఆమెవరు?

ఉ: ఈ విషయమున అర్జునైజరులనే విచారించుము.

ప్ర: శెల్యూటు, అనగా నేమి?

ఉ: హిందుస్థాన్ సేవాదళ నియముల ప్రకారము జాతీయ పతాకమునకు వందనము. చేయు(?) రించు పద్ధతి.

ప్ర: మీరు మరల నిట్టేపకారము చేసిన హైద్రాబాదునుండి వెడలగొట్టబడుదురు.

ఉ: నేనిది ఎరింగియే చేసితిని.

మాజిస్ట్రేటుగారు రెండు మూడునాళ్లు సత్ప్రవర్తనక్లు చేయుట తగదని రామస్వామిగారికి హితవొసగిరి. దానికి వారు సత్ప్రవర్తనని పలెన మాజిస్ట్రేటుగారికి కృతజ్ఞత దెల్పిరి.

(ఎచ్. ఎమ్. ఎస్.)

ఉస్మానియా విశ్వవిద్యాలయము. భూపాలు

భూపాలు సంస్థానములోని పాఠశాలలలో ఉస్మానియా విశ్వవిద్యాలయ ప్రవేశ పరీక్ష ప్రణాళిక అములులో నుంచబడినదనియు ఉస్మానియా విశ్వవిద్యాలయము వారు దీని నంగీకరించిరనియు, ఈ సంవత్సరము ప్రవేశ పరీక్షా పత్రికలు భూపాలుకు పంపబడినవనియు, తెలియుచున్నది

ప్రభువుగారి వితరణము

మహాఘనత వహించిన శ్రీనిజాం ప్రభువుగారు పూర్వపు టర్కీ సుల్తానుగారి వంశ సందర్శన మొసగిరి. వారి ప్రయాణపు ఖర్చులకుగాను అయిదు వేల రూపాయిలు నొసంగిరి

నల్లగొండ డివిజన్ తాలూకాదారు

నవాబు అహమదు యార్జంగు బహాదురుకు ఖుర్దాదు నెల ౧ తేదినుండి రెండునెలల సెలవొసగ బడినది. వీరిస్థానమున నల్లగొండ తాలూకా తహసీల్దారుగను న్న సయ్యదు అలీ ఖాన్ సాహెబ్ పని చేయుదురు. నల్లగొండ తహసీల్దారుగ ఆదే తహసీలు పేష్కారుగను అబ్దుల్ హమీదు సాహెబ్ తాత్కాలికముగ నియమింపబడిరి

గ్రామసమాచారములు

బూర్గంపహాడు

౧

[స్వకీయ విలేఖరి]

పులివేట

పాలవంచ సంస్థానమందలి పాలవంచ నాగవరము ప్రదేశములందు గౌరవనీయులగు రెసిడెంటుగారు రెండు పులులను, వారివెంట వచ్చిన అతిథులు మూడు పులులను వేటాడి చంపిరి విహాయకపురమునందు దుప్పిం తాలూక్దారు గారొక పులినిచంపిరని తెలియుచున్నది యీనెలలో మొత్తము ఆరుపులులు వధింపబడినవి

రాజభక్తి సభ

సంస్థానకుమార రాజావారగు శ్రీ విజయ అప్పారావు బహద్దరువారు, యిచటికి దయచేసినప్పటి నుండియు ప్రజలు వారియెడ విశ్వాలి భక్తి విశ్వాసములను ప్రకటించుచున్నారు పాలవంచ మకాములో శ్రీకుమార రాజావారికి, రెసిడెంటు బహద్దరువారి దర్శనము కలిగినది యిచటికి దయచేసి యున్న నూ ఒదారుగారి పరిచయముకూడా కలిగినది శ్రీవారు తమ సంస్థానపు వ్యవహారములను గమనించుచున్నారు శ్రీవారికి పాలవంచ తాలూకా మున్సిఫుగారైన పండిత రంగారావుగారొక విందు గావించిరి సంస్థానోద్యోగులు పక్షమున జిల్లా జడ్జీగారింట విందొసగిరి బూర్గంపహాడు వారల పక్షమున సేవా సంఘ భవనమందలి విశాలమగు మంటపములో దర్బారు జరుపబడి శ్రీవారికి సన్మానపత్రము సమర్పింపబడినది ఉద్యోగులు ప్రజలు దాదాపు వేయిమందికి పైగా వచ్చిరి దైవ ప్రార్థనతో సభ ప్రారంభమయ్యెను. అమాత్యులగు చారిత్రక విషయములతో కూడియున్న అప్పారావు పంతులుగారి చరిత్రలను, యీ పంక్తి మొదలు ప్రథమము నుండియు శ్రీ నిజాం ప్రభువుల్లు చూపుచున్న ఆపార కటాక్ష విశేషములను, శ్రీ హైదరాలీఖాన్ సాహెబుగారును శ్రీ [illegible] రావు కృష్ణారావుగారు ఉర్దూ తెలుగు భాషలయందు చక్కగా వివరించిరి. అంధులకు అల్పాహార విందొసగబడెను, శ్రీ నిజాం ప్రభువరేణ్యులకును శ్రీవారి కుటుంబమునకును, దీర్ఘాయువు కలుగునట్లు, జయజయ ధ్వానములతో సభ ముగింపబడెను మరునాడు శ్రీ కుమార రాజావారు పాఠశాలలయందలి బాలురకు మిఠాయిలు పంచిపెట్టించిరి

ఇతర విశేషములు

కొత్తగూడెం స్టేషనునుండి బూర్గంపాడు, నెల్లిపాక వరకు పడవలకు ఆవరమున్నట్టి మూజేదారుగా మరియొక మోటారు బస్సుకై అనుజ్ఞ దయచేసిరి యింతవరకు స్వామియొక్క కొత్తగూడెం, బూర్గంపహాడు వరకు రెండు బస్సులు నడుచుచున్నవి మూజేదారుగారి దయవలన ప్రజలకు యిప్పుడు కొంతవరకు సౌఖ్యము కలుగగలదు. జమాబంది జరుగుచున్నది భూమిశిస్తు చెల్లించుటకై పట్టాదారులు రైతులు మిక్కిలి బాధపడుచున్నారు పాఠశాలలందు సాంవత్సరిక పరీక్షలు జరుగుచున్నవి. ఎండలు తీవ్రమైనవి

సూర్యాపేట

[ఒక విలేఖరి]

గ్రంథాలయము

సుమారు యారు మాసముల నుండి కొన్ని కారణములవలన గ్రంథాలయ కార్యము సక్రమముగ జరుగకుండెను కాని మైత్రమాసము నుండి స్థానిక ప్రముఖులు గ్రంథాలయ విషయమునందు శ్రద్ధ వహించుచున్నారు

ఆంధ్రవిద్యార్థి సంఘస్థాపనము

17-7-40 బుధవారమునాడు 5 గం. విద్యార్థి సంఘము నేర్పాటుచేయవలయునని సుమారు నలుబదిమంది విద్యార్థులు గ్రంథాలయమునందు సమావేశమైరి వాటికూరు గి. వి. విద్యార్థులగు భాస్కరరావుగారు అధ్యక్షత వహించిరి వారు వి. ప్రసాదరావుగారు సోమయ్యగారు [illegible] గార్లు యుపన్యసించిరి పిమ్మట అధ్యక్షులు చైనా జపాను రష్యా మొదలగు దేశములను నుదాహరణముల నిచ్చుచు విద్యార్థులచేతనె ప్రతి సంస్థ బాగుపడునని యు ప్రస్తుతము రాజకీయ విషయములలో జోక్యము పుచ్చుకొనుట అవసరము లేదనిచెప్పిరి. తర్వాత వి. ప్రసాదరావుగారు అధ్యక్షులుగను వి. సోమయ్యగారు సాహాయ్యకులుగను [illegible] నరసింహాము కార్యదర్శిగను వి. కుబేరుడు సహాయ కార్యదర్శిగను, యెన్నుకోబడిరి సుమారు గం 7 లకు సభ సమాప్తమయ్యెను

1-8-40 గురువారము గం 8 లకు భద్రయ్య గారింట వి. ప్రసాదరావుగారి యాజమాన్యమున సభ జరిగెను. వెంకటేశ్వరరావుగారు వి. ఏ. జి. మల్లయ్య యన్ వీరయ్య [illegible] సత్యనారాయణరావు మల్లికార్జునరావు చంద్రమౌళీశ్వరరావు మొదలగు విద్యార్థులు యుపన్యసించిరి పిమ్మట శుక్రవారము డిబేటింగు మీటింగు పెట్టుటకు తీర్మానించిరి

రుద్రంకోట

[ఒక విలేఖరి]

శ్రీ బ్రహ్మానందాంధ్రభాషా నిలయ ప్రారంభోత్సవము

పాల్వంచ సంస్థానములోగల యీపురమున ప్రజోత్పత్తి సంవత్సరాది పండుగనాడు బ్రహ్మశ్రీ రామానుజాల వెంకట శాస్త్రిగారివె వారి జనకులగు కీర్తిశేషులయిన పండితబ్రహ్మానంద శాస్త్రిగారి స్మారక చిహ్నముగ అనేక గ్రంథములతో శ్రీ బ్రహ్మానందాంధ్రభాషా నిలయము స్థాపింపబడినది. ఈ నిలయ ప్రారంభోత్సవము వైశాఖ శు [illegible] రోజున జరిగెను ఉదయము విఘ్నేశ్వర సరస్వతి పూజలు జరుపబడెను. పూజానంతరము సభికులకు చందన తాంబూల ఫలాహారము లొసంగబడెను సాయంకాలము శ్రీకృష్ణదేవరాయల చిత్రపటము గ్రంథపతి సరస్వతుల చిత్రములను పల్లకిపై నుంపబడి మేళ తాళములతోను భాజా భజంత్రీలతోను జయజయ ధ్వానములు మిన్నుముట్టుచుండ ఊరేగింపు యుత్సవము జరిగెను ఉత్సవానంతరము సంస్థాపకులచే ప్రజలందరకును ఉపహారము లొసంగబడెను

సాయంకాలము ఆరుగంటలకు పురప్రముఖులు సమావేశమైరి. ఆయుర్వేద విశారద మంత్రిప్రగడ ఇత్యాది బిరుదాంకితులగు బ్ర. శ్రీ. అద్దంకి సీతారామ శాస్త్రి [illegible] గారు అధ్యక్షత వహించిరి. పత్రికాముఖముగ సంస్థాపకులగు [illegible] గారు గ్రంథాలయ స్థాపనముయొక్క కారణముల దెలిపిరి. ఈ సంస్థను అభివృద్ధిపరచుటకు ప్రజలు తోడ్పడవలయునని కోరిరి అధ్యక్షులు వేదకాలమునుండి ఇప్పటివరకు గల విద్యాపరిస్థితులు గ్రంథాల యావశ్యకత, ఆశ్రమములు పోషణవిధి, కార్యనిర్వాహకుల బాధ్యతలు, పత్రికలవలని లాభములు మున్నగు విషయములగూర్చి గంభీరోపన్యాసము గావించిరి. అనంతరము స్థానిక పాఠశాలో పాధ్యాయులగు శిలిగం జగన్నాథంగారు గ్రంథాలయోద్యమ చరిత్రను వివరించిరి స్వరచిత గ్రంథాల యాశీర్వాద పద్యములను జదివిరి

అధ్యక్షుల ఉపసంహారోపన్యాసానంతరము సభయందు గ్రంథాలయ కార్యనిర్వాహకు [illegible] కొన్ని తీర్మానములు గావింపబడెను క్రింది విధముగ కార్యనిర్వాహక సంఘ సభ్యులెన్నుకోబడిరి —

అధ్యక్షులు — మ. రా. శ్రీ [illegible] పంతులుగారు

ఉపాధ్యక్షులు — మ. రా. శ్రీ [illegible]

[illegible]

పలివెల [illegible]

పంతులుగారు

బ్రహ్మశ్రీ [illegible] గారు

కార్యదర్శి — శ్రీయుత శిలిగం జగన్నాథంగారు

సహాయ కార్యదర్శి శ్రీయుత రామానుజాల వేంకటశాస్త్రి గారు [సంస్థాపకులు]

కోశాధ్యక్షులు — మ. రా. శ్రీ కొత్తపల్లి నరసయ్యచౌదరిగారు మరి యెనమండ్రుగురు సభాసదులు

భాషాభిమానులగు కొందరు ప్రముఖులు యీ నిలయమునకు గ్రంథసహాయము జేసి గలరు. [illegible] విశ్రయ్యాయ మను వెల్లడించిరి. వారిని [illegible] కార్యదర్శి కృతజ్ఞతాభివందనము లర్పించి [illegible] సంస్థాపకుల గ్రంథములతో [illegible] నిలయము [illegible] కరించి [illegible] సుమారు [illegible] గంటలకు సభ జయజయ ధ్వానములతో [illegible] ముగిసెను

సైనికాధికారులు

నిజాం ప్రభుత్వ సైనికశాఖయందు ఎరువురు యీ క్రిందివారు నియమింపబడినట్లు తెలియుచున్నది వీరిలో కర్నల్ ఐదరూస్ ఖరదుగారు ఆఫీసరుకమాండర్ హోన్సుబ్రిగేడు చీఫ్ ఆఫ్ ది స్టాఫ్ గను, మేజరు లింగ్ కొర్టరు మాస్టరు గను నియమింపబడుదురు

భారతదేశమున విప్లవోద్యమ మెంతమాత్రము పనికిరాదు"

సు. దేవుగారి లేఖకు గాంధీమహాత్ముడు వ్రాసిన ప్రత్యుత్తరము

"విప్లవకారులు తమ ప్రయత్నములను విరమింపవలెను; అని గాంధిగారు బహిరంగముగా లేఖలను ప్రకటించుటవలన విప్లవకారులను మావ్యాసములో గాంధీగారు కూడ నిరంకుశ వర్గమునకు తోడ్పడుచున్నారు. విప్లవకారులుగూడ భారత స్వారాజ్యమునే మనః పూర్వకముగా కోరుచున్నారు గాన గాంధిగారు స్వయముగా విప్లవకారులతో మాటలాడి వారికి నచ్చచెప్పవలెను లేదా యిట్టి విజ్ఞప్తులను ప్రకటించుటయైన మానివేయవలెను" అని పెక్కుమందిలో నొకరు వ్రాసిన బహిరంగలేఖ నేడు వెలువడిన యంగు యిండియాలో ప్రకటింపబడెను.

మహాత్ముని ప్రత్యుత్తరము

"పెక్కుమందిలో నొకడని పేర్కొనబడిన యీ వ్యక్తి కీ॥ శే॥ సుఖదేవుగారు. సుఖదేవుగారు సర్దారు భగతుసింగుగారి మిత్రుడు. ఈ లేఖను సుఖదేవుగారు వ్రాసిరి గాని యింది ఆయన చనిపోయిన పిమ్మటనే నాకు అందజేయబడెను. ఇతను పెక్కుమందిలో నొకడు కాడు. రాజకీయ స్వాతంత్ర్యము కొరకు ఉరి కంబములవద్ద ప్రాణముల నర్పించుటకు సంసిద్ధులుగా నుండువారు పెక్కుమంది యుండరు. రాజకీయ హత్యలు మిక్కిలి అనుచితములే యైనను అట్టి హత్యలకు ప్రోత్సాహ మిచ్చుటకు ప్రధాన కారణము దేశాభిమానమేయని అంగీకరింపక తప్పదు. మనదేశమున రాజకీయహత్యావదత్వము పెరుగుచుండుట లేనిచో మనము అత్యంత దగును. ఇపుడు మన దేశమున జరుగుచున్న అహింసా విధానమునకు విజయము కలుగుట నిశ్చయము. అట్టి విజయము కలిగినచో రాజకీయ హంతకుల కీదేశము నవకాశమే లేకుండపోవును. ఎట్లైనను నేనట్టి నమ్మకముతోనే పనిచేయుచున్నాను "నాకు హింసయందు గల యిష్టమువలన మాత్రమే నేను యిట్టి విజ్ఞప్తులను చేయుచున్నానని" యీ లేఖకుడు వ్రాయుటలో నాకు చాల అన్యాయమును కలుగజేయుచున్నాడు. భారతదేశమున విప్లవోద్యమ మెంతమాత్రము కొనసాగదని ధృవపరచుటకు నేను చాల బలవత్తరమ్మైన కారణములు చూపియున్నాను."

(యంగు యిండియా)

సైక్లోస్టైల్ మెషిన్

సైక్లోస్టైలు మెషీను గ్రంథాలయముల నోటీసులు మున్నగు పనులకును, స్కూళ్లకును ఇష్టేహార్లు రూపొందించుటకును, చాల యుపయోగపడును. తెలుగు, ఉర్దూ, ఇంగ్లీషు వ్రాతకు మంచికలములుగల నలభై మెషీను సామానులతో కూడ మావద్ద కలదు. వలయువారు వివరములకు ఈక్రింది విలాసమునకు వ్రాయుడు.

మేనేజరు గోలకొండపత్రిక
హైదరాబాదు దక్కను

మా చందాదారులకు మనవి

మా గోలకొండ పత్రికయొక్క ౪ వ సంవత్సరము తేది ౧ తేదితో ముగియుచున్నది మీయందరి యాదరణముచే నింతవరకు నిర్విఘ్నముగా పత్రికను నడువగలిగితిమి. ఇప్పుడు తమతో మనవి చేయునది తామందరును పూర్వమువలెనే మమ్ము ప్రోత్సహింపవలయును. ప్రోత్సాహమనగా పత్రికకు పూర్వమువలెనే చందాయిచ్చుట. ఇంతే. కేవల మింతటితో నిలువక తామందరు తమ మిత్రులను చందాదారులనుగా చేర్ప ప్రార్థితులు.

సంవత్సరమునకు సుమారు ౧౦౦ లేదా వేలు పత్రికలు తమ సన్నిధికి వచ్చును. చందా పదునాల్గు రూపాయిలు మాత్రమే. ఈ రాష్ట్రములోని యితర పత్రికలతో మా పత్రికను పోల్చి చూచి నిష్పక్షపాతముతో విమర్శించి చూడుడు. దినపత్రికలని పేరుపెట్టుకొనిన పత్రికలు మా పత్రికకన్న నెట్లు విశేషమో మీరే గమనించుడు. మరియు ప్రతి పత్రిక సుమారు ౧ అణా విలువ. అనగా వారమునకు మీరు రెండణాలు మా పత్రికకు వ్యయము చేయుదురు. ఇంతమాత్రము వ్యయముచేయుట కష్టమగుపని కాదు. మా ఖర్చులు, భారములు ఎంత గలవో మీకే తెలియును. టప్పా టికెట్ల వ్యయము హెచ్చింపగా కొన్ని పత్రికలు తమ చందాను హెచ్చించెను. మేము మియట్లు చేయలేదు.

ఉన్నతుల యాంధ్రుల మేలుకొఱకిది యొక్కటే వార్తాపత్రికగా నిలిచినది. ఈ పత్రిక కేవల మొక్క సంఘమునకే యున్నదని యెవరును నిరూపించజాలరు, అన్నిజాతులను, అన్ని సంఘములను సమాన దృష్టితో నీ పత్రిక చూచుచున్నదని యీ ౪ సంవత్సరములనుండి మా పత్రికా పాఠకులు గుర్తించియున్నారు. కావున మేము మీయందరి సహాయము కోరుచున్నాము. ప్రతి చందాదారుడును కనిష్ఠము ఒక క్రొత్త చందాదారుని చేర్పవలెనని మేము ప్రార్థించుచున్నాము. ఇంతమాత్రపు సహాయము మీరు చేయజాలరా? అవశ్యము చేయగలరు అని మా దృఢవిశ్వాసము. కావున యుదాసీనముగా నుండక తాము తప్పక తమ ధర్మమును నెరవేర్తురని మనవి

ఇట్లు
వ్యవస్థాపకుడు

ముసల్మాను వీరమాత ఉపదేశము

పౌరుషయుతమైన పురుషులను స్త్రీలను తయారుచేయుట నాయుద్దేశము గాని బానిసలను తయారుచేయుట కాదు

ముసల్మానులు ప్రత్యేక సౌకర్యముల కొరకు కాచుకొనకూడదు.

లక్నోలో జరిగిన మహమ్మదీయ జాతీయవాదుల సమావేశమునకు ఆలీమాత బీబిఅమ్మగారీ క్రింది సందేశ మంపిరి:—

"ఇండియాలోని ముసల్మానులు హిందూదేశములో యొక భాగము మహమ్మదీయులు ప్రత్యేక సౌకర్యముల కొరకు ప్రత్యేక సౌఖ్యముల కొఱకు ఆశించకూడదు. వ్యక్తిసామర్థ్యము వలననే ఉన్నతస్థానములకు వచ్చుటకు మహమ్మదీయులు పాటుపడవలెను. మునుపటి మహమ్మదీయులు ప్రత్యేక హక్కుల కొరకు పోరాడుచు, మహమ్మదీయ మానవత్వమును, నైతిక మానసిక సౌష్టవమును నిందపాలు చేయుచున్నారు. నిర్భయముగా స్వేచ్ఛగా వర్తవించుటకు వరదాన్యము లేక తిరుగు భావియువకుల మూకలలోనే నాకిది తెలని గర్వించుచుంటిని. జిన్నాగారి 14 షరతులలో నొకదానిని నైన బలపరుపవలసినదని నా కుమారులు బోధించుటనే ద్వేషింతును.

కొలది సంవత్సరములు పరిపాలనచేసి పరిపాలనాధికారమును మహమ్మదీయులు గోల్పోయిరని షౌకతలీ చెప్పిన మాటలు నాకు విచారము కలిగించుచున్నవి. భారతదేశము ముసల్మానుల హస్తగతమైనప్పుడు మహమ్మదీయ జనసంఖ్య యిప్పటి కన్నను బహు స్వల్పమని షౌకతలీ మరచిపోయెనా? పౌరుష యుతమైన పురుషులను స్త్రీలను తయారుచేయుటే నా యుద్దేశముగాని కేవలము బానిసలను తయారుచేయుట నా యుద్దేశము కాదు. కేవలము స్వసామర్థ్యము చేతనే పైకి వచ్చుటకై ప్రయత్నమునందు మడియుటకు జరుగవలెను. నా కుమారుల విషయములో నేను కోరుచున్నది, ప్రతి వీరమాతయు యిట్టి వాంఛనే గలిగియుండునని నా నమ్మకము.

జాతీయ భావమునకు ప్రతికూలముగా ప్రచారము చేసినంత మాత్రమున ధనము చేకూర్చవచ్చునని మౌలానా షౌకతలీగారును మాతనియనుచరులును తలచుచున్నట్లున్నది. ప్రభుత్వమువారికి ధన సహాయము చేయదలచిన చేయవచ్చును. కాని మేమెట్టి సహాయమును చేయజాలము.

గాంధీజీ స్థిర సంకల్పుడైన యోధుడు

భారతదేశ సమస్యలకు మూలకారణము ఆర్థిక దైన్యమే

"సంస్థానాధీశుల ప్రత్యేక స్వాతంత్ర్యాధికారములను గౌరవించి పెంపొందించుటవలన ప్రజాపీడనమును నిరంకుశాధికారమును చిరస్థాయిగా వర్థిల్లజేయుటయే యగుచున్నది

బ్రెయిల్స్‌ఫర్డుగారు "న్యూలీడరు" పత్రికలో గాంధీ మహాత్ముని అద్భుతప్రభావమును గొనియాడుచు నొకవ్యాసము వ్రాసిరి. దానినుండి ముఖ్యభాగములు దిగువ నుద్రితములు:—

గాంధిగారికి కాంగ్రెసు సభవారు సర్వాధికారము నొసగిరి, రౌండుటేబిలు సభలో ఆయన సర్వస్వతంత్రుడై దేశస్వాతంత్ర్యముకొరకు వాదించవలెను. ఆయనవెంట రౌండుటేబిలుసభకు వెళ్లెడి వారందరును ఆయనకు అనుచరులై మంత్రులై సలహాదారులై వెళ్లెదరు. లండనుసభలో ఈయన పూర్వపురుషుడొకడు నిలువబడి బ్రిటీషు సామ్రాజ్యాధీశులతో వాదించుచుండగా అఖిలనాగరిక ప్రపంచముయొక్క వీక్షణములన్నియును ఆయనవైపునకే ప్రసరించి యుండును.

కరాచీ కాంగ్రెసు తీర్మానములయొక్క భావార్థమేమిటి? భారతీయులకు సాధ్యమైనంత స్వాతంత్ర్యము నొసంగవలయుననియే రౌండుటేబిలుసభవారు ఇదివరలో తయారుచేసిన రాజ్యాంగ ప్రణాళికలో కొన్ని తాత్కాలిక సంరక్షణములను మినహాయింపులను చేర్చియుండిరి. ఈమాత్రము మినహాయింపులన్నియు భారతదేశ క్షేమార్థమేయని రుజువుచేయబడినచో తప్ప ఈ ప్రణాళికను ఈ సంరక్షణ సదుపాయములను భారతీయులు అంగీకరింపజాలరు.

గాంధిమహాత్ముడు సాధ్యమైన ఆదర్శములనే గుణించుచుండు ననియు పాశ్చాత్య ప్రపంచమునకు అక్కరకురాడనియు కొందరు భావించుచున్నారు. కాని యీతడు ప్రత్యక్ష ప్రమాణములతోనే మాట్లాడుచుండును ఊహించుచుండును. ఆయనకు రాజ్యాంగతంత్ర నిర్మాణ శాస్త్రమునందు ప్రావీణ్యము లేకపోవచ్చును. కాని ఆయన నివసించియున్న దేశములోని గ్రామవాసులు సరిగా తిండిలేక మలమల మాడుచున్నారో ఆయనకు నిరంతరము గోచరించుచునే యుండును. అందువల్లనే ఆయన ఎండుద్రాక్ష పండ్లను, మేకపాలను భుజించి నిరాడంబరమయిన గడిసెలో నేతపని చేయుచున్నారు.

ఆయనకొక్క చేమాట ఒక్కటే బాణము నిరుపేదలగు భారతీయుల కందరకును కడుపునిండ కూడు కావలెను సైన్యములను వెచ్చింపబడు వ్యయమును సగమునకు తగ్గింపవలెను. పెద్ద యుద్యోగస్థుల విపరీత జీతములన్నియు సగమునకు తగ్గింపవలెను. పన్ను సగము చేయవలెను. ఇవన్నియు ఏ రీతిగా అమలు జరుగవలెనో ఆయనుల్లంఘనీయ శాసన ప్రతిబంధకము లెట్టివో అవన్నియు చర్చింపవలసిన యవసరము ఆయనకు లేదు. గ్రామస్థులైన వ్యవసాయదారులకుగల కోర్కెలనె ఆయన వ్యక్తపరచుచున్నారు.

ప్రజలహక్కులను స్వాతంత్ర్యములను గూర్చి గాంధీమాట గట్టిపడినదిగా మాట్లాడుటవలన ఆయన సంతృప్తిజెందడు గాంధిమహాత్ముడు సైనికవ్యయభారము తగ్గవలెననియు ఉద్యోగుల జీతములు మార్పుజెందవలెననియు కోరుచుపట్టుదల వహించుచున్నాడు. కనుక రౌండుటేబిలు సభవారు నిర్ణయించిన తాత్కాలిక మినహాయింపులు సమూలముగా కదల్చబడవలెను. సైన్యములకై వెచ్చింపబడు ద్రవ్యము ఖర్చుపెట్టుటయుండిన యెడల భారతీయుల కింకొకవిధమైన నష్టము లుండకపోవుట లభింపగలదనియే గాంధిగారు కోర్కె చేయుచుందురు.

భారతదేశ సమస్యల కన్నింటికిని ఆదిబీజము ఆర్థిక దైన్యమే. బ్రిటిషువర్తకులు వ్యాపారము వల్లదేశైశ్వర్యము క్షీణించిన భారతదేశము తనవ్యాపార పరిశ్రమలను కాపాడుకొని ప్రోత్సహించుకొనుటకై విదేశవస్తు సామగ్రిపై హెచ్చుసుంకములను విధించుకొనుటకు భారతదేశము స్వాతంత్ర్యాధికారమును కలిగియుండుట కవకాశ మొసంగబడుట లేదు. లాంకషైరుమిల్లు వస్త్రములు దిగుమతియగుటవలన భారతదేశములో వస్త్రోత్పత్తి క్షీణించినది అందుకొరకే నేడు భారతదేశము ప్రశాంతముగా ఆత్మసంరక్షణమార్గము నవలంబించుచున్నది కోస్తావ్యాపారము చేయుటకు భారతీయునౌకలు నిషేధింపబడినవి. ఇతర అధినివేశరాజ్యములన్నింటియందును కోస్తానౌకావ్యాపారమంతయు ఆయా అధినివేశములకే చెందియున్నది,

రౌండుటేబిలుసభవారు తమ అభిప్రాయసారాంశములను నిర్ణయించుచు లిఖించియుండిన పత్రము చాలవిషయములలో గర్హ్యపడదగియున్నది సంస్థానాధీశులుగూడ భారతశాసనసభను ప్రతినిధులుగా ఎన్నుకొందురనియు నాటి అభిప్రాయమును నిర్ణయించి వ్రాయుండిరి భారతజాతియొక్క ప్రజాసామ్యములో పోటిచేయుహక్కు నాటికి ౧౦ మందికిమాత్రమే ఇప్పుడు ఒసంగబడియున్నది. భూస్వాములైన సంస్థానాధీశులు తమ స్వలాభములను మరింత ఎక్కువగా కాపాడుకొని పెంపొందించుటకొక సూతనావకాశము కల్పింపబడినదేకాని ప్రజాసామాన్యమునకు కావలసిన స్వాతంత్ర్యావకాశము కల్పింపబడలేదు.

ప్రజలు గవర్నమెంటునకు చెల్లించు[illegible] కాంత వ్యాపారాల[illegible] విద్యాశాఖల[illegible] సౌకర్యముల ద్వారా తిరిగిపొందుచున్నారు కాని భూస్వాములకు జమీందారులకు ప్రభువులకు ఆసామీలు చెల్లించెడిప్రజలు ద్రవ్యమునకు ప్రతిఫలము ప్రజలకు కలుగుటలేదు కాబట్టి యిట్టి సంస్థాన ప్రభువుల ప్రత్యేక స్వాతంత్ర్యాధికారములను గౌరవించి పెంపొందించుటవల్ల ప్రజాపీడనమును నిరంకుశాధికారమును చిరస్థాయిగా వర్థిల్లచేయుటయే యగుచున్నది.

సెంట్రల్ బ్యాంకు ఆఫ్ ఇండియా (లిమిటెడు)

వసూలు మూలధనము రు ౩,౩౬,౯౬,౨౦౦

చెల్లింపబడిన మూలధనము రు ౧,౬౮,౧౩,౨౦౦

రిజర్వుడ్ అండు కాంటిజెన్సీ ఫండు రు ౧౬,౨౦,౦౦౦

హెడ్ ఆఫీసు:- బొంబాయి. ఇండియా యందలి ప్రతి ముఖ్యపట్టణములలో శాఖలుగలవు.

స్థానిక శాఖలు.— హైదరాబాదు, సికింద్రాబాదు

కరెంటు డిపాజిట్స్:— లెక్కలు కల్దారు, రూపాయలలోను హాలీరొక్కముల యందును వ్రాయబడి యున్నవి. చెల్లుబడి మరియు మిత్తి ఇవ్వబడును. ఎవరైనను రెండు నాణెములయందును లెక్కలుంచుకొనవచ్చును.

సేవింగు బ్యాంకు డిపాజిట్స్:— లెక్కలు కల్దారు, రూపాయలయందును హాలి రొక్కముల యందునుఉండును వడ్డీ నూటికి సంవత్సరమునకు ౩½ రూప్యములివ్వబడును. చెల్లుబడి మొత్తమునకు సంవత్సరమునకు నూటికి ౪ రూ వడ్డీ. ఎవరైనా రెండు నాణెముల యందును లెక్కలుంచుకొనవచ్చును.

(ఫిక్సుడ్ అండు షారు డిపాజిట్స్)—

విలువ బెట్టబోవు మొత్తములు ఎల్లప్పటికిన్నిని లేక కొంతకాలమునకైనను సంచునట్టివైనను ఉంచుకొనబడును. ఇవి రెండు విధముల నాణెముల యందుండవచ్చును. వీని వడ్డీ బాబతులు కంపెనీకి వ్రాసి తెలుసుకొనవచ్చును

లోన్సు ఓవర్ డ్రాఫ్ట్స్, క్యాష్ క్రెడిట్లు: తగిన జమానతుమీద అందరికి తగినవడ్డీ ప్రకారమివ్వబడును. స్టెర్లింగ్ డ్రాఫ్ట్స్ టెలిగ్రాఫిక్ ట్రాన్స్‌ఫర్స్ మొదలగునవి హైదరాబాదు నుండి యిచ్చుట చేయబడును. బంగారు కడ్డీలు [illegible] లేక గినీలు [illegible] లవి అమ్మబడును

సీల్ చేసి ముద్రవేసి పంపిన పైకమును జమానతులును జాగ్రత్తగానుంచుట కొరకు పుచ్చుకొనబడును. వాని మీద వడ్డీ రాబట్టబడును. ప్రతి విధమైన బ్యాంకు వ్యవహారము చేయబడును.

కావలయును

నిజాం రాష్ట్రములో ప్రతిజిల్లా తాలూకాలలో చీఫ్ ఏజంట్లు సబ్ ఏజంట్లు

నెలకు రు ౧౦౦ లు, రు ౫౦ లు జీతముల మీద కావలయును

[illegible]

వివరములకు:—

వి. ఎ. రామయ్య అసిస్టెంటు సెక్రటరీ

[illegible] కంపెనీ లిమిటెడ్ వరంగల్లు

దక్కన్ హెయిర్ ఆయిల్ (రిజిష్టరు)

ఇది దేశీయవస్తువులలో ప్రథమ [illegible] [illegible] దీని లాభములను [illegible] [illegible] వైద్యులను ఉన్నతాధికారులను. దేశ విదేశ ప్రముఖులను [illegible] ప్రదర్శనము [illegible] [illegible] ఇంకను చేయుచున్నారు. కనుక మా [illegible] జాగ్రత్తపడుటకు "దక్కన్ హెయిర్ ఆయిల్" పేరున, ఇరువురు స్త్రీలు [illegible] పటముగల ట్రేడ్ మార్కును, పరీక్షించవలయును. [illegible] సీసా [illegible] లభించును.

మేనేజరు దక్కన్ హెయిర్ ఆయిల్ కంపెనీ

Deccan Hairoil Co

పురానా హవేలీ వెనుక హైదరాబాదు.

మా వద్ద హార్మోనియములు క్యామరాలు గడియారములు, గ్రామఫోనులు, రికార్డులు, తదితర వస్తువులు, ఫోటోగ్రాఫ్ సామానులు మొదలగునవి చౌక ధరలకే లభించును.

బి. జి. చిమల్‌గీకర్ గౌలిగూడెం పుత్లీబావి, హైదరాబాదు

B. G. Chemal gikar

వ్యాపారమభివృద్ధి జెందుటకు

ప్రకటనయే

మూలాధారము

గోల్కొండ పత్రికా ప్రకటన రేట్లకై పత్రికమేనేజరుకు వ్రాసి తెలిసికొనుడు

ఉచితము

నిజాంరాష్ట్ర గ్రంథాలయములకు మాత్రమే!

"శ్రీ॥ శ్రీ॥ పింగిళి జనార్దన రెడ్డి గారి జీవితము: రచనలు" అను తెనుగుగ్రంథము. నిజాంరాష్ట్రమందలి గ్రంథాలయముల కన్నిటికిని ఉచితముగా నిచ్చుటకై శ్రీయుత పింగిళి వెంకట రామారెడ్డి దేశముఖుగారు అనుజ్ఞ నిచ్చియున్నారు. కావలసినవారు వెంటనే మా గోలకొండ పత్రికాలయమునకు వ్రాసి తెప్పించుకొనవచ్చును.

మేనేజర్

గోలకొండపత్రిక

రాతిచిప్పలు [illegible]

[illegible]

[illegible] హైదరాబాదు

మేలైన ఎలక్ట్రిక్ సామానులు సరసమైన ధరలకు దొరుకు స్థలము:—

ఎం. సత్తయ్య [illegible]

త్రూపుబజారు అంగ్రేజీ పోలీసుస్టేషనువద్ద

హైదరాబాదు (దక్కన్)

[illegible]

[illegible]

[illegible] మహాత్మా గాంధీ గారి [illegible]

[illegible] పుస్తకములను [illegible] ద్వారా పంపించబడును. పుస్తకముల [illegible] [illegible]

నా. [illegible] అండ్ కో.

[illegible] దగ్గర

హైదరాబాదు దక్కన్

పత్రికలందరిచే

విక్రయించబడుచున్నది

ఆతంకనిగ్రహ మాత్రలు

ప్రపంచమందంతటను ప్రసిద్ధిబడసినది. మొండిజ్వరములు, మలబద్ధకము, [illegible], శారీరకబలహీనత మొదలగునవి దీనిచే నివారించబడును.

౩౨ మాత్రలుగల బుడ్డి 1-కి ధర రూ. 1.0.0

పూర్తి వివరములు గల మా క్యాటలాగునకై వ్రాయుడు.

ఇనాం! కామశాస్త్రము. ఇనాం!!

ఆతంక నిగ్రహ ఫార్మసి

2౯, బ్రాడ్వే మద్రాసు.

REG No M 45

Reg. No. M. 2185

గోలకొండపత్రిక

తూప్రబజారు హైదరాబాదు దక్కన్.

సంవత్సరము చందా

ము. ౭—౦—౦

ఖర్చ ,, ౩—౨—౦

విడి పత్రిక ౦—౧—౪